## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.21-08-2018.**

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.562/2017 సెక్షన్ 376 (2)(ఐ), 450, 452 ఐ.పి.సి** మరియు సెక్షన్ 6 ఆఫ్ పోక్సో కేసులో నిందితుడైన విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీ, జక్కంపూడికి చెందిన తాడిపర్తి ఏసు(36)కు ఈ రోజు అనగా ది.21.08.2018న 3వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) వారు నిందితునకు 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భవానీపురం, కరకట్ట సౌత్, దుర్గాభవాని గుడి వారు ఇచ్చిన గదిలో తన అమ్మమ్మ అయిన పితాని పైడితల్లితో నివాసం ఉండే 7 సంవత్సరాల వయస్సుగల మైనర్ బాలికను పై నిందితుడు ది.14.10.2017వ తేది సాయంత్రం 6 గంటల సమయంలో మైనర్ బాలిక గుడి మెట్లపైన పడుకుని ఉండగా, ఆమెను పై నిందితుడు కాలితో తన్ని నిద్రలేపి ఆ మైనర్ బాలిక ఉండున్న గదిలోని బాతురూమ్‌లోకి తీసుకుని వెళ్ళి ముక్కపచ్చులారని ఆ పసి మైనర్ బాలికను మానభంగం చేయగా, ఆ సమయంలో మైనర్ బాలిక ఏడుస్తూ కేకలు వేయగా అది విన్న తన అమ్మమ్మ అక్కడకు వచ్చి బాతురూమ్ తలుపులు బలవంతంగా తీయ్యగా పై నిందితుడు బాతురూమ్ తలుపు తీయ్యగానే బాలిక అమ్మమ్మను త్రోసి అక్కడ నుండి పారిపోవడం జరిగింది. జరిగిన సంఘటనపై మైనర్ బాలిక అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ అప్పటి ఎస్.ఐ అయిన శ్రీ ఎన్.నాచారయ్య గారు కేసు నమోదు చేయగా, అప్పటి ఇన్‌స్పెక్టర్ అయిన శ్రీ కె.శ్రీనివాసరావు గారు కేసును దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీ, జక్కంపూడికి చెందిన తాడిపర్తి ఏసు(36)పై కేసు నిరూపించ బడటంతో, 3 వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) గారు, ఈ రోజు అనగా ది.21.08.2018న నిందితునకు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున ఏ.పి.పి అయిన శ్రీ దోనేపూడి సాంబశివ రావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో సి.ఎమ్.ఎస్ ఏ.ఎస్.ఐ మరియు పోలీస్‌కానిస్టేబుల్ సహకారంలో 15 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---